## జిల్లా వార్తలు

# పిల్లదొంగలు - పోలీసు బాస్‌లు

కంచే చేను మేసిన చందాన నెల్లూరులోని సెంట్రల్ క్రైం పోలీస్‌స్టేషన్‌లో పనిచేసే ఇద్దరు కానిస్టేబుళ్లు, పిల్ల దొంగలను ప్రోత్సహించి, వారు కొట్టుకొచ్చే మొత్తంలో ప్రతిరోజూ భాగం తీసుకొం

### నెల్లూరులో దారుణం

టున్న విషయం బయట పడింది. నెల్లూరు పోలీసుల దిగజారుడు తనాన్ని లోకానికి చాటింది. నగరంలో ఆరు మంది నేర ప్రవృత్తి గల బాలురను క్రైం పోలీసులు ప్రోత్సహిస్తున్నారు. వీరు ఆత్మకూరు బస్టాండ్, ఆర్టీసి బస్టాండ్‌లతో పాటు, చిన్నబజారు, స్టోన్‌హౌస్‌పేట ప్రాంతాల్లో సెల్‌ఫోన్లు, ఆడవాళ్ల చేతుల్లోని పర్సులు దొంగిలించేవారు. దొంగిలించిన మొత్తం క్రైం పోలీసులకు ఇస్తే వారు తృణమో ఫణమో ఇచ్చి మిగతా మొత్తం నొక్కేసేవారట. ఇద్దరు బాల నేరస్తులు 18తేది అనిత థియేటర్ వద్ద దొంగతనానికి ప్రయత్నిస్తుండగా స్థానికులు పట్టుకొని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో అప్పజెప్పారు. హుషారుగా పని చేసే ఎస్‌ఐ చెంచుబాబు వీరిని విచారించగా విషయమంతా చెప్పారట. దీంతో విస్తుపోయిన ఎస్‌ఐ ఈ విషయాన్ని వున్నతాధికారులకు నివేదించాలా వద్దా అనే

తొరవ 8వ పేజీలో

# కావలి 'పోస్ట్'లో కోటి స్వాహా

ప్రజలు ఎంతో నమ్మకంతో పోస్టాఫీసుల్లో సొమ్ము దాచుకొంటారు. అటువంటి పోస్టాఫీసులే ఈ మధ్య స్వాహాలకు వేదికలవుతున్నాయి. పోస్టల్ వున్నతాధికారులకు ఈ విషయాలు తెలిశాక వీటికి మసిపూసి మారేడుకాయ చేసి ఏదో ఒక విధంగా సర్దేస్తున్నారు. జిల్లాలో ఇప్పటికి పలు పోస్టాఫీసుల్లో రికరింగ్ డిపాజిట్లు లక్షల్లో స్వాహా అయ్యాయి. వీటన్నింటిని తలదన్నుతూ కావలి మెయిన్ పోస్టాఫీసులో దాదాపు కోటి రూపాయల మేర రికరింగ్ డిపాజిట్లు, తదితర నిధులు సిబ్బంది చాకచక్యంగా చప్పరించేశారు. ఈ విషయాన్ని విచారించమని నెల్లూరు ఈస్ట్ సబ్ డివిజనల్ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్‌ను నియమించారు. ప్రసాద్ నిజాయితీ పరుడైన అధికారి కావడం వల్ల వ్యవహారాలన్నీ బయట పడనారంభించాయి. దీంతో స్వాహారాయుళ్లు 19తేది కుటుంబ సమేతంగా విజయవాడ వెళ్లి వస్తుండిన ఆయనపై

### తపాలా శాఖలో అవినీతి భూతం

కిరాయి రౌడీల చేత కావలి రైల్వేస్టేషన్‌లో హత్యాయత్నానికి ఒడిగట్టారు. ప్రసాద్ ప్రయాణించే కంపార్ట్‌మెంట్‌లో వుండిన అయ్యప్ప భక్తులు ఆయన్ను రక్షించారు. దాడి విషయాన్ని పోస్టల్ ఇన్‌స్పెక్టర్, పోలీసులకు ఫిర్యాదు చేసి వున్నతాధికార్ల దృష్టికి తీసుకెళ్లారు. ఈ వ్యవహారాన్ని పోస్టల్ శాఖ విచారించలేదన్న అభిప్రాయానికి వచ్చిన వున్నతాధికారులు సిబిసిఐడి విచారణ కోరుతున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. పోస్టాఫీసుల్లో పనిచేసే వుద్యోగులకు పనిలేకుండా పోవడంతో రకరకాల జిమ్మిక్కులతో పోస్టల్ సేవింగ్స్, ఆర్‌డి ఖాతాల్లోని నిధులు స్వాహా చేస్తున్నారు. బాధ్యులను ఒకసారి కఠినంగా శిక్షిస్తే మరోసారి ఇటువంటి కుంభకోణాలు ఛోటు చేసుకోవు.

### సబ్ కలెక్టర్‌పై కన్నెర్ర!

గూడూరులో దురాక్రమణలను

తొరవ 8వ పేజీలో

# భలే మంచి లంచం బేరం

ఆత్మకూరులో నాలుగు కోట్ల రూపాయల విలువ చేసే భూమిని పాత ఎమ్మార్వో అప్పనంగా ఏడు లక్షల రూపాయలకు డిగ్రీ కాలేజి నిర్వాహకులకు అప్పచెప్పడం వెనుక లక్షలాది రూపాయలు చేతులు మారాయి. ఈ వ్యవహారం ఆలస్యంగా బయట పడింది. ఎస్‌ఆర్‌జె డిగ్రీ కళాశాలను కడప జిల్లాలోని సోమశిల ముంపు

### ఆత్మకూరులో అన్యాయం

గ్రామం మాధవరం నుంచి ఆత్మకూరుకు తరలించారు. అనంతరం గ్రామంలోని వాగు పోరంబోకు ఐదెకరాలను కళాశాల అభివృద్ధికి మార్కెట్ రేటుకు ఇవ్వాలని అప్పటి ఎమ్మార్వో శ్రీనివాసమూర్తికి దరఖాస్తు చేశారు. ఈ ప్రతిపాదనలకు ఎమ్మార్వో కళాశాల యాజమాన్యంతో చర్చించి 15 ఎకరాలకు పెంచారు. కడవ ఎమ్మీ,

తొరవ 7వ పేజీలో

# ఇందిరమ్మకూ మామూళ్లా?

ఉదయగిరిలోని గృహ నిర్మాణ శాఖ సిబ్బంది అక్రమ బాటన పయనిస్తూ లబ్ధిదారుల భరతం పడుతున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ పథకంలోని ఇళ్లు వీరిపాలిట కాసుల పంట కురిపిస్తున్నాయి. గతంలో ఒక్కో అసెంబ్లీ నియోజక వర్గానికి ప్రతియేటా వెయ్యి ఇళ్లు మంజూరవుతుండగా, ఇంది

### అడిగే వారెవరు?

రమ్మ పథకం వల్ల అవి నాలుగు రెట్లు అయ్యాయి. దీంతో ఇళ్ల నిర్మాణ పర్యవేక్షణ, బిల్లుల చెల్లింపు ఆ శాఖ వారికి తలకు మించిన భారమైంది. దీంతో శాఖాపరంగా పని విభజన పద్ధతుల్ని ప్రవేశపెట్టుకొని లబ్ధిదారులకు బిల్లుల చెల్లింపు కోసం అనేక బ్యాంకుల సేవల్ని వినియోగించుకొంటున్నారు. దుత్తలూరు మం

తొరవ 8వ పేజీలో


## అభివృద్ధి ప్రదాతకు స్వాగతం! సుస్వాగతం!!



ప్రపంచ పారిశ్రామీకరణపటంలో ప్రత్యేక గుర్తింపుతో
నెల్లూరు జిల్లా రూపు రేఖలన్నీ మారిపోతాయని ఎవరూ కలగనలేదు.
కాని కనని కలలు మీ వల్ల నిజమయ్యాయి

మొన్న...
కృష్ణాపట్నం పోర్టు, మెగా పవర్ ప్రాజెక్ట్,
లెదర్ పార్కు, ప్రత్యేక రైలు మార్గం

నిన్న...
అంతర్జాతీయ చెప్పుల కంపెనీలు
అపాచీ, మోజాలకు మాంబట్టు కేంద్ర స్థానమయ్యింది

నేడు..
టెక్స్‌టైల్స్ కంపెనీల రాకతో
మేనకూరు అపురూప వస్త్ర నిలయం కానుంది
జిల్లాలో ప్రత్యేక ఆర్థిక మండళ్ల ఏర్పాటుతో
వేలాది కుటుంబాల్లో వుద్యోగాలతో వెలుగులు నింపుతున్న
వాస్తవ అభివృద్ధి ప్రదాత, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు

**డా॥ వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారు**

భారీ టెక్స్‌టైల్స్ పార్కుల శంకుస్థాపనకు 25తేదీ నాయుడుపేట వస్తున్న
సందర్భంలో **హృదయ పూర్వక స్వాగతం.**





డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి
ముఖ్యమంత్రి

నెలవల సుబ్రహ్మణ్యం
శాసనసభ్యులు, సూళ్లూరుపేట

వాకాటి నారాయణరెడ్డి
ఛైర్మన్: నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు

